నవభూమి
హైదరాబాద్
08 ఏప్రిల్,2025 మంగళవారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


# భూ వివాదంపై భేటీ

- డిప్యూటీ సీఎం భట్టి కీలక ఆదేశాలు
- విద్యార్థులపై కేసులు ఉపసంహరణ



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 7:** కొన్ని రోజులుగా హాట్ టాపిక్ అయిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు.

అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందం ్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రి యపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. ఇలా ఉండగా, మీటింగ్ ముగిసిన వెంటనే తెలంగాణ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్సియు విద్యార్థులపై నమోదైన కేసులు ఉపసంహరణ చేయండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. దీనికి సంబంధించి పోలీసులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. హెచ్సియు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇలా ఉండగా, తమ డిమాండ్లు నెరవేర్చలేదన్న కారణంతో విద్యార్థుల భేటీకి దూరంగా ఉంది.

**యూనివర్సిటి నుంచి వచ్చేయండి.. వాళ్లకు భట్టి పిలుపు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు బలగాలను ఉపసంహరిచాలని, వన్యప్రాణుల సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని హెచ్‌సీయూ వీసీ బీజేరావుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి సమస్యపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్, ఎన్‌ఏపీఎం, వి.సంధ్య, డబ్ల్యూటీజేఏసీ కే. సజయ, డబ్ల్యూటీజేఏసీ, ఇమ్రాన్ సిద్ధిఖీ, సీడబ్ల్యూఎస్ ఇండియా తదితరులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మోహరించిన పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని మంత్రుల బృందానికి వినతిపత్రం సమర్పించారు.

వారు చేసిన విజ్ఞప్తిని మంత్రుల సబ్ కమిటీ సానుకూలంగా స్పందించింది. సబ్ కమిటీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అధ్యాపకులు, రిజిస్ట్రార్ గతంలో చేసిన విజ్ఞప్తిని క్రోడీకరిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌కు లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి, బోధన, పరిశోధనలకు సురక్షితంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వానికి అచంచల విశ్వాసం ఉందని పునరు ద్ఘాటిస్తున్నామని అన్నారు. 2/04/2025న యూనివర్సిటీలో శాంతి భద్రతలు, విద్యార్థులు అధ్యాపకుల భద్రతకు క్యాంపస్‌లో పోలీసులను అందుబాటులో ఉంచాల్సిందిగా హెచ్‌సీయూ రిజిస్ట్రార్ కోరారు. ఆ మేరకు గతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయ జేఏసీ, పౌర సంఘం సభ్యుల విజ్ఞప్తికి స్పందించి కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాలను మినహాయించి మెయిన్ క్యాంపస్ సమీపంలో పోలీస్ బందోబస్తు ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పక్షాన మీకు తెలియజేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా 400 ఎకరాలు ఉన్న కంచ గచ్చిబౌలిలో చెట్ల సంరక్షణ తప్ప ఏ ఇతర కార్యకలాపాలకు అనుమతించకూడదని చెప్పిందన్నారు. క్యాంపస్‌లో కార్యకలాపాలు శాంతియుతంగా జరిగేలా హెచ్‌సీయూ సొంత సెక్యూరిటీ ఏర్పాటు చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. హెచ్‌సీయూ నుంచి లికిత పూర్వకంగా హామీ వచ్చిన తర్వాత పోలీసులను ఉపసంహరిస్తామని తెలిపారు. ప్రభుత్వ0 హెచ్‌సీయూకి సంబంధించిన అంశంలో అందరితోనూ చర్చలకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ప్రభుత్వ పక్షాన హెచ్‌సీయూ అధికారులు హామీ ఇవ్వాలని అన్నారు విద్య, నైపుణ్యం సామాజిక బాధ్యత సాధించడంలో యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి పని చేయడానికి సదా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు

హెచ్‌సీయూ భూ వివాదంపై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది

24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో.. తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు.మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9 , 10 , 11 న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు పోలీసులు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐని ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్టు చేసినందున కొన్ని ఆధారాలతో పోలీసులు ప్రస్తుతం కేసు నమోదు చేసి విచారణను కొనసాగిస్తున్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో కాషాయ

# జెండా ఎగరేయాలి

- తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ
- పార్టీ ఎదుగుదలకు క్షేత్రస్థాయిలో సమీక్షలు
- బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్
- మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యం
- గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 7:** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్రాంగూడలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం బూత్ కమిటీ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బసవ లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త 14వ తేదీలోపు వారి ఇంటిపై బీజేపీ జెండా ఆవిష్కరించాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, కాషాయ జెండా ఎగరవేయాలన్నారు. అతి తక్కువ సమయంలో తీవ్ర వ్యతిరేకత మూట గట్టుకున్న చరిత్ర ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బూత్ స్థాయి నాయకులు బూత్ పరిధిలోని ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ వివరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్, కిసాన్ సమ్మాన్ నిధి, ముద్ర యోజన, అటల్ పెన్షన్ యోజన, అగ్నిపథ్ లాంటి వాటిని ప్రజలకు వివరించి, అవగాహన కల్పించి అందరూ వినియోగించుకునేలా చూడాలని సూచించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పదికి పది డివిజన్లను గెలవాలన్నారు. భారతీయ జనతా పార్టీ విజయపథంలో నడుస్తుందన్నా కేవలం బూత్ స్థాయి కార్యకర్తల వలన మాత్రమే అని, ప్రతి కార్యకర్త ఒక యోధుడని కొనియాడారు. ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ కోసం సిద్ధంగా ఉన్నారని, మనం ఇప్పటి నుండే ప్రజలతో మమేకమై వారికి అందుబాటులో ఉంటూ కష్టనష్టాలను తెలుసుకుంటూ అవసరమైన ప్రతి చోట సహాయ సహకారాలను అందిస్తూ సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్, కో కన్వీనర్ మణిభూషణ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, స్వామి గౌడ్, నరేందర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, తిరుపతి, రాజు, శ్రీను, యాదగిరి, గోవింద్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ సింగ్, గోపాల్, పాల్గొన్నారు



# వేసవిలో దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

## మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు










**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 7 :** చలివేంద్రం ప్రారంభం ఓల్డ్ ఆల్వాల్ లో నేమూరి గణేష్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నేమూరి సాయిరాం గౌడ్ శ్రీ గురు దత్త పూజ స్టోర్ ఆధ్వర్యంలో చలివేంద్రమును ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. వేసవిలో దాహార్తి నుంచి కాపాడుట కు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని మైనంపల్లి తెలిపారు. ప్రారంభోత్సవ సమయంలో చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి సి ఎల్ యాదగిరి, బొబ్బిలి సురేందర్ రెడ్డి బలవంత రెడ్డి, కృష్ణ గౌడ్ నాగేశ్వరరావు, సంజీవ కుమార్, అశోక్ కుమార్ ,సాయికుమార్, మల్లికార్జున్ వెంకటేష్ ,రమాదేవి , గాయత్రి,శశికళ మొదలవారు పాల్గొన్నారు

# రవీంద్ర భారతిలో ఘనంగాభారత్ ఆర్ట్స్ అకాడమి (గిన్నిస్ రికార్డ్ హెూల్డర్) యానివర్సరీ సెలబ్రేషన్స్ వార్షికోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్ ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)–** భారత్ ఆర్ట్స్ అకాడమి (గిన్నిస్ రికార్డ్ హెూల్డర్) యానివర్సరీ సెలబ్రేషన్స్. వార్షికోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి.శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా బాల రాముని పురస్కారాలు బెస్ట్ పర్ఫార్మెన్స్ స్టూడెంట్స్ అవార్డ్స్ ప్రదానం చేశారు.అవార్డు గ్రహీతలు సాయి ఆరాధ్యా,హనిన్య, (సహిత టీచర్), సహార,శ్రీ ప్రతీక గిరిధర్ రెడ్డి, స్వరరం పెండోట, శ్రీ సితార, పి రవీంద్ర చారి,(పాలకుర్తి),జనగాం, త్రిష,స్వాతి,10 మంది స్టూడెంట్స్ పార్టిసిపేట్ గంగాధర్ రెడ్డి మా మ్యూజిక్ టీటీ సేవ ఆర్టిస్ట్ మధు స్వర మ్యూజిక్ అకాడమి మనీ కొండ హైదరాబాద్ వారు పాల్గోన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతల కు అభినందనలు తెలిపారు. స్టూడెంట్స్ తల్లిదండ్రులు ధన్యావాదములు తెలిపారు.




# టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, వార్షిక దినోత్సవ వేడుకలు



**ఖైరతాబాద్ ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)–** టి కే ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షిక దినోత్సవ వేడుకలపై నివేదికటి కే ఆర్ ఎడ్యు కేషనల్ సొసైటీ: ఎ లెగసీ ఆఫ్ ఎక్సలెన్స్2001లో స్థాపించబడిన ఎడ్యుకేషనల్ సొసైటీ ఉన్నత విద్యా రంగంలో ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్ మాజీ మేయర్, మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మరియు దూరదృష్టి గల నాయకుడు తీగల కృష్ణ రెడ్డి స్థాపించిన ఈ సొసైటీ వివిధ విభాగాలలో ఔత్సాహిక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అంకితం చేయబడింది. అతని డైనమిక్ నాయకత్వంలో, సమాజం విపరీతంగా అభివృద్ధి చెందింది, అటువంటి ప్రధాన సంస్థలను స్థాపించింది:టి కే ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (2002)తీగల కృష్ణ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (2005) టి కే ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్స్ (2003) టికేఆర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (2007)30 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఈ సంస్థలు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ జె ఎన్ టీ యూ) మరియు ఉస్మానియా యూని వర్సిటీ (ఓయూ)తో అనుబంధంగా ఉన్నాయి ఐక్ట్. పి సీ ఐ చే ఆమోదించబడ్డాయి. అకడమిక్ ఎక్సలెన్స్, సాంకేతిక పురోగతి సమగ్ర అభివృద్ధిపై బలమైన దృష్టితో, టికేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థిరంగా పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులను ఉత్పత్తి చేసింది.సొసైటీ అనుభవజ్ఞులైన నిర్వాహకుల బృందంచే నిర్వహించ బడుతుంది: డాక్టర్ టి.హరినాథ్ రెడ్డి (కార్యదర్శి) విద్యపై మక్కువ ఉన్న విశిష్ట వైద్యుడు. టి. అమరనాథ్ రెడ్డి (కోశాధికారి) – సంస్థకు వ్యూహాత్మక దృష్టిని తీసుకువచ్చే నిర్వహణ నిపుణుడు.టి కే ఆర్ లో వార్షిక దినోత్సవ వేడుకలు: ఒక గొప్ప సంప్రదాయం గత 20 సంవత్సరాలుగా, టి కీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యార్థులు, అధ్యాపకులు సంస్థ సాధించిన విజయాలను స్మరించుకోవడానికి వార్షిక దినోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ ఈవెంట్ సంప్రదాయం, సంస్కృతి శ్రేష్ఠత యొక్క శక్తివంతమైన మిశ్రమం మూడు రోజుల పాటు జరుపుకుంటారు: 1వ రోజు: "త్యోహార్" – సాంప్రదాయ దినంభారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం యొక్క వేడుక.విద్యార్థులు మరియు అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులలో వైవిధ్యం మరియు ఏకత్వాన్ని ప్రదర్శిస్తారు. సాంప్రదాయ జానపద ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు జాతి ఆహార దుకాణాలు లీనమయ్యే అనుభవాన్ని సృష్టిస్తాయి.2వ రోజు: "షిఙ్నే" – కల్చరల్ ఫెస్టివిద్యార్థులు తమ కళాత్మక సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదిక. సంగీతం, నృత్యం, నాటకం, ఫ్యాషన్ లలిత కళలలో పోటీలు. ప్రసిద్ధ జాతీయ అంతర్జాతీయ కళాకారులచే ప్రత్యక్ష కచేరీలు. సంవత్సరాలుగా, ఫెస్ట్‌లో పరిక్రమ, హార్డ్ కౌర్, అక్సెంట్, ఎడ్వర్డ్ మాయ, అరిజిత్ సింగ్, కనికా కపూర్, అంకిత్ తివారీ, నకాష్ అజీజ్, సునిధి చౌహాన్, గురు రంధవా, నేహా కక్కర్ కార్తీక్ ఉన్నారు.3వ రోజు: "వార్షిక రోజు" – ఎక్సలెన్స్ వేడుకలు అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధన విజయాలు అధ్యాపకుల సహకారాన్ని గుర్తించే అధికారిక కార్యక్రమం. విశిష్ట అతిథులు పూర్వ విద్యార్థులు వారి అనుభవాలను అంతర్దృష్టులను పంచుకుంటారు. విద్యావేత్తలు, క్రీడలు పాఠ్యేతర కార్యకలాపాలలో అత్యుత్తమ విద్యార్థులకు అవార్డులు స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి. ఈవెంట్ గ్రాండ్ సాంస్కృతిక వినోద రాత్రితో ముగుస్తుంది. నాయకత్వం కళాకారిణి జోనితా గాంధీతో ప్రెస్ మీట్ టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ముఖ్య సభ్యులు, ప్రముఖ గాయని జోనితా గాంధీతో ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. సెషన్ సంస్థ యొక్క విజన్, విజయాలు భవిష్యత్తు ప్రణాళికలను హైలైట్ చేసింది గ్రాండ్ షిఙ్నే కల్చరల్ ఫెస్ట్ గురించి అంతర్దృష్టులను అందించింది. శ్రీ తీగల కృష్ణా రెడ్డి, ఛైర్మన్: "విద్యే ప్రగతికి పునాది. మా లక్ష్యం టి కె ఆర్ఎడ్యుకేషనల్ సొసైటీ అనేది మన విద్యార్థుల భవిష్యత్తును రూపొందించే మన దేశ అభివృద్ధికి దోహదపడే ప్రపంచ స్థాయి అభ్యాస అనుభవాలను అందించడం. మా సంస్థలు విద్యార్థులు ఒకే విధంగా అభివృద్ధి చెందుతున్నందుకు మేము గర్విస్తున్నాము. "డాక్టర్ టి.హరినాథ్ రెడ్డి, సెక్రటరీ: "మా వార్షిక దినోత్సవ వేడుకలు టి కే ఆర్ యొక్క అభివృద్ధి, ఆవిష్కరణ ఐక్యతకు ప్రతీక. విద్యార్థులు, అధ్యాపకులు అతిథులను కలిసి అభ్యాసం, సృజనాత్మకత సాంస్కృతిక ప్రశంసలను పెంపొందించే కార్యక్రమం కోసం ఇది మాకు గర్వకారణం. అమర్‌నాథ్ రెడ్డి, కోశాధికారి: టి కే ఆర్ లో, విద్యావేత్తలకు మించిన ప్రతిభను పెంపొందించడాన్ని మేము విశ్వసిస్తున్నాము. మా సాంస్కృతిక ఉత్సవం, మా సాంస్కృతిక ఉత్సవం, అకడమిక్ క్యాలెండర్‌లో అత్యంత ఎదురుచూస్తున్న ఈవెంట్‌లలో ఒకటిగా పరిణామం చెందింది, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి, ప్రపంచ ప్రతిభను బహిర్గతం చేస్తుంది.జోనితా గాంధీ, గాయని: "షిఙ్నేలో ప్రదర్శన ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవం. విద్యార్థుల శక్తి ఉత్సాహం అసమానమైనవి. సంగీతం ఒక సార్వత్రిక భాష, ఇటువంటి పండుగలు కళల ద్వారా వైవిధ్యాన్ని జరుపుకుంటూ ప్రజలను ఎలా ఏకతాటిపైకి తీసుకువస్తాయో చూడటం ఆశ్చర్యంగా ఉంది. తీర్మానంటి కె ఆర్ఎడ్యుకేషనల్ సొసైటీ అకడమిక్ ప్రకాశం సాంస్కృతిక చైతన్యం యొక్క వారసత్వాన్ని కొనసాగిస్తుంది. వార్షిక దినోత్సవ వేడుకలు సంపూర్ణ విద్య పట్ల సంస్థ యొక్క నిబద్ధతను గుర్తుచేస్తాయి, భవిష్యత్తులో సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులను ప్రోత్సహిస్తాయి. శ్రేష్ఠత పట్ల అచంచలమైన అంకితభావంతో, టి కె ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ విజ్ఞానం, సృజనాత్మకత ఆవిష్కరణలకు ఒక వెలుగు వెలిగింది.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 7 :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్స్ సౌకర్యం చేస్తామని, మరి దాదాపు రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంత వరకు ఉద్యమకారుల అంశం పై స్పందించకపోవడం, స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం మల్కాజ్గిరి నియోజకవర్గ ఫోరం అధ్యక్షులు పుట్నాల కృష్ణ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ప్లీనరీ సమావేశానికి ఆహ్వానిస్తూ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం జరపగా ఇందుకు అనుగుణంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖ రరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేస్తూ ఉద్యమకారుల ప్లీనరీకి హాజరవుతానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 134 డివిజన్ గౌరవ కార్పొరేటర్ విజయశాంతి ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్ టఫ్ ప్రతినిధి భాస్కర్, శ్రీధర్ 1969 ఉద్యమకారుడు ఆడేపు శివ్ కుమార్ నేత ఫోరం సభ్యులు సత్యనారాయణ, మంద శోభన్ బాబు, ముత్యాలు, బంగారు మల్లేష్ చారి, సుధీర్, సతీష్, వెంకటేష్, యాదవ్, సరిత, రమేష్ ఆంజనేయులు, గణేష్, శ్యాం కుమార్, శ్రీ పాల్, రమేష్ చారి హనుమాన్ చారి, జామ మహేందర్, చలిమల మహేష్ కుమార్‌లి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు





**కూకట్‌పల్లి, ఏప్రియల్ 7, నవభూమి ప్రతినిధి :** కూకట్పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు గారి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి సామ్రాజ్య పట్టాభిషేక కార్యక్రమంలో, శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు గారి సతీమణి మాధవరం లక్ష్మీబాయి గారు, చైర్మన్ తులసిరావు దంపతులు, మరియు గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు గారు స్థానిక భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థాన ప్రాంగణమంతా శోభాయమానంగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల వారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు సీసీ కెమెరాలు

### పోలీసులతో సమానం : సిఐ సత్యనారాయణ



**మేడ్చల్,- ఏప్రిల్ 7:(నవభూమి ప్రతినిధి)-** ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో సీసీ కెమరాల పాత్ర కీలకమని మేడ్చల్ సిఐ అద్దాని సత్యనారాయణ అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి ఓ కళాశాల సహకారంతో మేడ్చల్ పట్టణ పరిధిలోని కిష్టాపూర్ లో ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. స్థానిక ప్రజలు తమ భద్రతకై సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఒకింత మంచిదని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషిచేసిన మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి సిఐ సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో సీసీ కెమెరాలు పోలీసులతో సమానమని తెలిపారు.

## యువతిపై అత్యాచారం యత్నం

### కేసు రైల్వే పోలీసులకు బదిలీ

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 7:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిపై అత్యాచారయత్నానికి యత్నించిన దుండగులు.యువతిపై అఘాయిత్యానికి యత్నించగా రాయితో కొట్టి వారి బారినుండి తప్పించుకొని మేడ్చల్పోలీస్స్టేషన్లోఫిర్యాదుచేసినభాదితయువతి.విచారించిరైల్వే పోలీసులకు బదిలీ చేసిన మేడ్చల్ పోలీసులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న రాత్రి మేడ్చల్ -గౌడవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో యువతిపై గుర్తుతెలియని యువకులు అసభ్యంగా ప్రవర్తించిఅత్యాచారయత్నానికి యత్నించిన ఘటన, యువతి తప్పించుకొని మేడ్చల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న మహిళ పోలీసులతో విచారణ జరిపి కేసు నమోదు చేశారు. రైల్వే స్టేషన్ లో జరిగిన ఘటన కావడంతో రైల్వే పోలీసులకు కేసు అప్పగించామని మేడ్చల్ సిఐ సత్యనారాయణ తెలియజేశారు







## ఘనంగా శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవం

■ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 07, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి గ్రామంలోని రామాలయంలో శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని శ్రీ సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని సద్గుణాల్ని అనుసరిస్తూ నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గూడెపు నాగరాజు, మేకల రమేష్, మాధవరం శ్రీనివాసరావు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, శివాచౌదరి, సంజీవ్ రావు, కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి ఆలయంలో హెల్త్ క్యాంప్
## ఏర్పాటు చేసిన లిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం

■ నిమ్స్ ఆస్పత్రి ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు అభినందనీయం, స్థానిక ప్రజలు
■ స్వామివారి ఆశీస్సులతో ఈ అవకాశం రావడం అదృష్టం
■ లిమ్స్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రామరాజు





**రాజేంద్రనగర్ నవభూమి ఏప్రిల్ 06-** శ్రీరామనవమి సందర్భంగా అమ్మపల్లి దేవాలయ ప్రాంగణంలో లక్షలాది మంది భక్తులకు ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని శంషాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఒకటైన లిమ్స్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రామరాజు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని శ్రీరామనవమి సందర్భంగా అమ్మపల్లిలోని సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం ఎంతో ఘనంగా నిర్వహించిన రాములోరి కల్యాణ వేడుకల్లో భాగంగా నిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం భక్తులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలి వచ్చినట్లు వాళ్లందరికీ ఉచితంగా హెల్త్ చెకప్ చేయడంతో పాటు మందుల, పరీక్షలు, చేసి తగు హెల్త్ పరమైన సూచనలు వాళ్ళందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా లీమ్స్ ఆస్పత్రి డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ,లిమ్స్ హాస్పటల్ యాజమాన్యం గత కొంతకాలంగా ఎన్నో ఉచిత సేవ కార్యక్రమాలు చేస్తూ వస్తుందని అందులో ముఖ్యంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు కండక్ట్ చేయడంతో పాటు ప్రజలకు ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేయడం జరిగిందనన్నారు. గతంలోనూ వెండికొండ సిద్దేశ్వర జాతర ఉత్సవాలు తోపాటు శంషాబాద్ మండలంలో ప్రతి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటుచేసి ప్రజలకు తగు వైద్యాన్ని సూచనలు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని డాక్టర్ రామరాజు తెలిపారు, అందులో భాగంగానే అమ్మపల్లి దేవాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా వచ్చిన భక్తులందరూ లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలకు కావలసిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు, నిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం చేస్తున్న ఉచిత హెల్త్ క్యాంపు సేవలను పలువురు లిమ్స్ యాజమాన్యంతో పాటు సిబ్బందిని అభినందించి కొనియాడి కృతజ్ఞతలు తెలిపారు, అంతేకాకుండా ఉచితంగా వైద్యం చేస్తూ ఎంతో మంది పేద హృదయాలలో లిమ్స్ హాస్పిటల్ కి ప్రముఖ స్థానం ఉంది అని అక్కడ వచ్చిన భక్తులందరూ లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం భక్తులకు కావలసిన అన్ని సేవలు అందించారని దీనితో పాటు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వచ్చిన భక్తులందరికీ ఉచితంగా మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు, ఆ శ్రీరాముని యొక్క దీవెనలతో పాటు భక్తుల ఆశీస్సులు కూడా లిమ్స్ హాస్పటల్ యాజమాన్యంపైన ఉంటాయని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామరాజు,మరియు డాక్టర్ గోవర్ధన్,డాక్టర్ అనురాధ, డాక్టర్ సంతోష్, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్మిత,సిబ్బంది రాజు,సత్య,రాహుల్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## గాజులు రామాపురంలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్

**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 7: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ అంబేద్కర్ విగ్రహం నుండి జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం మొదలవడం జరిగింది. రెండవ రోజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ గారు మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేష్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లయాక్,షేక్ అహ్మద్, షఫీ, అఫ్జల్, లాల్, మొహమ్మద్, గఫ్ఫార్, అజయ్. రహీమ్ ఖాన్, రెహన బేగమ్, మోయిన్, కామేష్, రవి చారి, అమర్ అలీ, పవన్,మరి లింగ, అన్వర్, శ్యామ్, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు

## అక్రమ నిర్మాణాలు అరికట్టాలి

### ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 7:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లో జంట సర్కిల్ లో జరిగిన ప్రజావాణి లో అక్రమ నిర్మాణాలను ఆరికట్టాలనీ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. కుత్బుల్లాపూర్ -గాజులరామరం సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు, ఎలక్ట్రికల్ కుత్బుల్లాపూర్ డివిజన్ లోని అంబేద్కర్ భవన్ వద్ద స్ధానిక కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో అంబేద్కర్ జయంతి ఉండడంతో చేస్తాను తొలిగి ంచాలనీ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. గణేష్ నగర్ లో తోపుడు బండ్లవల్ల. ఇబ్బందులు అవుతుందన్నారు. చింతల్ భగసింగ్ నగర్ లో హాస్పిటల్ కేటాయించిన స్దలంను రక్షించాలనీ అందులోని అక్రమ నిర్మాణాలను తోలగించాలనీ కోరారు.జగద్గిగుట్ట హిరిడిహిల్స్ స్ట్రీట్ లైట్స్,సిసి రోడ్డు వేయాలనీ అసోసియేషన్ నాయకులు కోరారు.

## అల్లూరి సుభద్రమ్మకు నివాళ్ళులర్పించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 07, (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్‌లోని ఏ.ఎస్.రాజు నగర్ నివాసి అల్లూరి వెంకటపతి రాజు సతీమణి అల్లూరి సుభద్రమ్మ గత నెల 28న స్వర్గస్తులయ్యారు. సోమవారం నిర్వహించిన పెద్ద కార్యం కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని అల్లూరి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. సుభద్రమ్మ మానవీయ విలువలు కలిగిన వ్యక్తి అని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బంధువులు, స్నేహితులు, స్నేహితుల బంధువులు హాజరై తమ శ్రద్ధాంజలి ఘటించారు


# ఐఎంజి భారత్‌కి కేటాయించిన 400 ఎకరాలు స్థలం హెచ్‌సీయుకే తిరిగి ఇచ్చేయాలి

■ **పూర్వ విద్యార్థి ఆకుల సతీష్**

**కుత్బుల్లాపూర్ - ఎప్రిల్ 7:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాలు స్థలం 2004లో ఐ ఎం జి భారత్ కి కేటాయించిన స్థలాన్ని తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నందు డిస్టిక్ రెవెన్యూఆఫీసర్కుఫిర్యాదుచేయడం.జరిగింది.సంద ర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ షేర్లింగంపల్లి మండలం, కచ్చి గచ్చిబౌలిలొ సర్వేనెంబర్ 25 నందు 1975 కేంద్ర ప్రభుత్వం 6పాయింట్ఫార్ములా భాగంగా నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చొరవతో యూనివర్సిటీ ఏర్పాటు (%బఅఊజవతీంఅ్ఎ శీట ఎఎవతీఝఝఎ ఖష్,1974- చీశీ39 శీట% 1974) చేయడం జరిగింది. కేంద్రం ప్రభుత్వం ఆదేశం మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ డైరీకి చెందిన సర్వేనెంబర్ 25 కంచ గచ్చిబౌలిలో 2500 ఎకరాలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకోసంకేటాయించడం(D.No:3624/01/74) జరిగింది. ప్రస్తుతము సెంట్రల్ యూనివర్సిటీ నందు 12 స్కూల్స్ 41 డిపార్ట్మెంట్లు దాదాపు 5,000 మంది విద్యార్థులు దేశం విదేశాల నుండి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. ముఖ్యంగా ఈ సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ ఓరియెంటెడ్ విద్యా విధానం నడుస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ %ఝా ఛశీతీశ్రీఎ తీఝఅఎఱఅస్త్ర% లో (801బి850) దేశంలోని యూనివర్సిటీ కు 17(%చీ×=ఖీ) వీశీఖఛ79, శీఅ స్త్రశీఱఅస్త్ర జూతీశీయవష్ఠంఛ 183,జూఫవత్ం%ఛ46 వంటి అత్యున్నతమైన విద్యా ప్రమాణాలు, రీసెర్చ్ %ఎజఖ% జరుగుతుంది. బెంగళూరు %××ూ%). ఇటువంటి అత్యున్నతమైన అకాడమిక్ మరియు రీసెర్చ్ ఓరియెంటెడ్ యూనివర్సిటీ మన తెలంగాణలో ఉండడం మనకు గర్వకారణం. గత రాష్ట్ర ప్రభుత్వలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి భూమిని కేటాయించాయి కానీ, భూమిపై హక్కులు కల్పించలేదు. కానీ 1975లో భూమిని కేటాయించగానే అప్పటి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ %స్త్రబతీబఎష్ఝఎంష్త్ర% సింగ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అకాడమిక్ బిల్డింగ్ కు కేటాయించిన 20 లక్షలరూపాయలతో2500 ఎకరాల చుట్టూ దాదాపు 23 కిలోమీటర్ల కాంపౌండ్ వాల్ నిర్మించడం వల్లనే ఈరోజు వరకు కూడా ఎకరం స్థలం కూడా కబ్జా గురికాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం చర్యలు తీసుకుంది. ఈ విధంగా కాంపౌండ్ వాల్ నిర్మించడం వల్లనే దాదాపు 50 సంవత్సరాల దట్టమైన చెట్లు వల్ల అడవి నిర్మాణం మరియు కొండలు మరియు సరస్సులు, బయోడైవర్సిటీ, %టశ్రీశీతీఝడటఝఅఖ%మరియు%జూఝ- ఛశీఛఎం,ఎవవతీ,734ంజూవఛఱవం శీట జూశ్రీఝత్ం డ220ంజూవఛఱవం శీట ఎఱతీఎం% సాధ్యమైంది. కానీ గత 50 సంవత్సరాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హయాంలో 473 ఎకరాలు విద్యా సంబంధిత వ్యవస్థల ఏర్పాటు కోసం తీసుకోవడం జరిగింది మరియు ఇతర అవసరాల కోసం 266 ఎకరాలు తీసుకోవడం జరిగింది. ఈ విధంగా తీసుకోవడం వల్ల ప్రస్తుతం యూనివర్సిటీకి



1761 ఎకరాలు మాత్రమే మిగిలింది. ముఖ్యంగా 2004లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఐ ఎం జి భారత్ స్పోర్ట్స్ సంస్థకి 400 ఎకరాల స్థలం కేటాయించడం 39612(2)2003 స్:13-1-2004 2004/2004 జరిగింది. ప్రవేట్ సంస్థకి యూనివర్సిటీ స్థలం కేటాయించడానికి వ్యతిరేకించిన రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం 2006 సంవత్సరంలో కేటాయింపులు రద్దు చేయడంపై హైకోర్ట్ నందు ఐఎంజి భారత్ సంస్థ (24781/2006) పిటిషన్ వేయడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వాదనలు నడిచినవి. చివరకు 2024 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందాలను రద్దు చేసుకునే హక్కు ఉందని, ప్రభుత్వ భూమి కాబట్టి పిటీషనర్ విఐపి కొట్టి వేయడం జరిగింది. దీనిపై పిటిషనర్ మరొకసారి సుప్రీంకోర్టులో సవాల్ చేయగా సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వ భూమి కేటాయింపులు ఒప్పందాన్ని రద్దు చేయడానికి సమర్థించింది. అంతే కాకుండా 2004 సంవత్సరంలో కాలనీ కోసం హైదరాబాద సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 18.30 ఎకరాల స్థలాన్ని రోడ్డు కోసం వాడుకున్నదకి స్థలం కేటాయించాలని పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ మరియు ప్రభుత్వాలు కేటాయించాలేదు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 2021 సంవత్సరంలో హైకోర్టు నందు 816/202 దాఖలు చేయడం జరిగింది, కానీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం స్థలం కేటాయించకపోవడం కాకుండా ప్రభుత్వ స్థలం మా ఇష్టం అంటూ కౌంటర్ నమోదు చేయడం దాని కోర్టు కూడా ఆమోదించడం జరిగింది, గత %దీ=ూ% రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ స్థలాన్ని కాపాడే ఆలోచన లేకుండా తీసుకుని ఆలోచన విధానాన్ని ప్రస్తుత ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ 400 ఎకరాల స్థలాన్ని యునివర్సిటీకి అప్పజెప్పకుండా %ట+అఱం% బదిలాయించి తద్వారా ఇండస్ట్రీస్ కేటాయించాలని ప్రయత్నం చేస్తూ, అనుకున్నదే తడువుగా గత 50 సంవత్సరాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం రక్షించిన స్థలలో చెట్లని పకృతి పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ, ఎలాంటి ఫారెస్ట్ యూనివర్సిటీ మరియు ఇరిగేషన్ వ్యవస్థల నుండి అనుమతులు లేకుండానే చదును చేయడం అంతేకాకుండా ప్రస్తుతం వివాదం జరుగుతున్న 400 ఎకరాల నందు పీకాక్ లేక్ :3701)గున్నేరుకుంట :3746 చక్కని మంచినీటితో సరస్సులు కూడా ప్రమాదంలో పడే అవకాశం కలదు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులే కాకుండా తెలంగాణ దేశవ్యాప్తంగా ప్రజలందరూ కూడా సుందరమైన పకృతిని కాపాడాలని మరియు 400 ఎకరాల స్థలాన్ని తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అప్పగించి, విద్యా అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేయడం కాకుండా భవిష్యత్తు దేశ విద్యా రీసెర్చ ఆవసరాలకు ఉపయోగపడే కార్యక్రమాన్ని మేము భావిస్తున్నాం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 1974లో



Akula Satish
HCU Alumni
9912345194

Supdt LC Section
7/4

To
The District Collector,
Ranga Reddy District,
Telangana State.

Date: 07-04-2025

Subject: Request for reallocation of 400 acres of university land to the University of Hyderabad for academic and research purposes

Respected Madam/Sir,

I, Satish, a former student of the University of Hyderabad (2003–2005 batch), write this letter to bring to your kind attention a matter of utmost importance concerning the land originally allotted to the University of Hyderabad (HCU) and its subsequent encroachment and usage issues.

The University of Hyderabad was established in accordance with the Six-Point Formula and under the University of Hyderabad Act, 1974 (Act No. 39 of 1974). In line with this, 2,325 acres of land in Survey No. 25, Kancha Gachibowli, Serilingampally Mandal, Ranga Reddy District, were allotted to the university by the Government of Andhra Pradesh through D.O. No. 3624/01/74.

Currently, the University hosts 12 Schools and 41 Departments, with nearly 5,000 students from India and abroad. It has earned national and international recognition through its research and academic programs — ranked 17th in NIRF, and within 801–850 in QS World Rankings, with 183 ongoing research projects and 46 patents filed.

The university originally had possession of 2,325 acres of land, and a 23-kilometer boundary wall was built around it by the first Vice Chancellor, Prof. Gurbaksh Singh, to preserve the area for academic use. Over time, 473 acres were allocated to other educational institutions, and 266 acres were diverted for non-educational purposes, leaving only 1,785 acres in the university's effective possession.

In 2004, the then Government of United Andhra Pradesh (led by TDP) issued orders (Memo No: 39612/Asn.V(2)/2003 dated 13-01-2004 and GO No: 1948/2004) to allocate 400 acres of this land to a private entity, IMG Academies Bharat. However, this allocation was cancelled(AP GAZETTE NO:31, 14 DEC 2006) in 2006 by the Congress-led government under Dr. Y.S. Rajasekhara Reddy. IMG Bharat filed Writ Petition No. 24781/2006, which was under litigation for nearly two decades.

In 2024, both the High Court and the Hon'ble Supreme Court upheld the cancellation, confirming that the land belongs to the government and was allotted for university use. Despite these verdicts, the current situation on the ground is deeply concerning. It has been reported that under the present state government, trees are being felled and the ecology of this protected area is being destroyed — including lakes like Peacock Lake (ID: 3701) and Gunnerukunta (ID: 3746) — without any authorization from

ఏర్పాటు చేసినప్పుడే భవిష్యత్ విద్యా ప్రమాణాలు మరియు రీసెర్చ్ దృష్టిలో పెట్టుకొని 2500 ఎకరాల కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కులు కల్పించకుండా ప్రతిసారి తమ అవసరాల కోసం భూములను తీసుకోవడం వల్ల భవిష్యత్తులో యూనివర్సిటీ అవసరాలకు భూమి సరిపోకపోవడమే కాకుండా విద్యా ప్రమాణాలు నూతన కోర్సులు రీసెర్చ్ విస్తరించడానికి ఆస్కారం లేకుండా అవుతుంది. కావున ప్రస్తుతము ఐ ఎం జి భారత్ కి కేటాయించిన 400 ఎకరాల స్థలాన్ని తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించాలని గతంలో వివిధ అవసరాల కోసం తీసుకున్న 739 ఎకరాలకి బదులుగా 396 ఎకరాలు కేటాయించారు కావున, మిగిలిన 343 ఎకరాలు గోపనపల్లి వైపు యూనివర్సిటీకి అనుకోని ఉన్న ప్రభుత్వ భూమి 343 ఎకరాలు కేటాయించాలని, భవిష్యత్ నందు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్థలాన్ని ఎవరు తీసుకోకుండా యూనివర్సిటీకి ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం వల్ల అకాడమీ మరియు రీసెర్చ్ అవసరాల కోసం వినియోగించుకునే అవకాశం ఉంటుంది అన్నారు.. కార్యక్రమంలో ముఖేష్, ఇంద్రపాల్ యాదవ్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డిని కలిసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 7:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం ,సమాచార ప్రజా.సంబంధాలమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసినకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు



## సమస్యల పరిష్కారానికై కృషి: సనత్‌నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. కోట నీలిమ



**ఖైరతాబాద్ ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)-** సనత్‌నగర్ నియోజకవర్గంలోని రాంగాపాల్‌పేట్ డివిజన్ మహిళా నేతలు డివిజన్‌లో ఉత్పన్నమైన వివిధ సమస్యలను సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. కోట నీలిమ దృష్టికి తీసుకొచ్చారు.సమస్యల విషయమై సానుకూలంగా స్పందించిన డా. నీలిమ, సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు చేయూతనిచ్చే పార్టీ అని పేర్కొంటూ, మహిళల కోసం తీసుకొచ్చిన అనేక పథకాలను డివిజన్‌లోని ప్రతి మహిళకూ అందించాలనే లక్ష్యంతో పని చేస్తానని డా. నీలిమ తెలిపారు. అలాగే, మహిళల కోసం అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించామని, తద్వారా మహిళలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జయ శీలం, రేష్మా, సరిత, జ్యోతి, నిర్మల, శశికళ తదితరులు పాల్గొన్నారు

## జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుంచి ప్రత్యేక అవకాశం

### విద్యా కాలం పూర్తయిన విద్యార్థులకు వన్ టైమ్ ఛాన్స్ పరీక్షలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 7, నవభూమి ప్రతినిధి:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ), హైదరాబాద్‌కు అనుబంధితమైన ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర కళాశాలల విద్యార్థులకు విశ్వవిద్యాలయం ఒక కీలకమైన ప్రకటన చేసింది. తమ విద్యా కాలవ్యవధి పూర్తయినప్పటికీ డిగ్రీ పొందేందుకు అవసరమైన అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం వన్ టైమ్ ఛాన్స్ పేరుతో ప్రత్యేక సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనుంది. ఈ పరీక్షలు 2025 మే/జూన్ నెలల్లో నిర్వహించబడి, అన్ని కోర్సుల విద్యార్థులకు వర్తిస్తాయి. ఇలాంటి అవకాశాన్ని మునుపు కోల్పోయిన, కానీ ఇంకొకసారి తమ డిగ్రీ పూర్తిచేసుకోవాలనుకునే అభ్యర్థులకు ఇది గొప్ప అవకాశం. పరీక్షలకు సంబంధించిన పూర్తి సమాచారం, దరఖాస్తు విధానం, ఫీజు వివరాలు మరియు టైమ్‌టేబుల్ వంటి వివరాలు 2025 ఏప్రిల్ 7వ తేదీ నుంచి జేఎన్టీయూ అధికారిక వెబ్‌సైట్ www.jntuh.ac.inలో లభ్యం కానున్నాయి.

విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యా జీవితాన్ని సజావుగా కొనసాగించుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

## శ్రీ కాంత్ ఆకాల మృతి సిపిఎం సంతాపం

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 7:** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్ర శ్రీ కాంత్ ఆకాల మృతికి సిపిఎం గార్ల మండల సోమవారం సంతాపం వ్యక్తం చేసింది. స్థానిక మంగపతిరావు భవనంలో ఏర్పాటుచేసిన శ్రీ కాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# విద్యార్థుల అద్భుత ప్రతిభతో ముందుకు

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్

- స్కూల్ చైర్మన్ సంగని రాజు వెల్లడి
- ఘనంగా జరిగిన స్కూల్ వార్షికోత్సవం







**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** ఓల్డ్ మల్కాజిగిరి లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాల్ లో వార్షికోత్సవ వేడుకలను స్కూల్ యాజమాన్యం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పర్యావరణం పరిరక్షణ , స్త్రీ విద్య పైన ప్రదర్శించిన నాటకాలు అందర్నీ ఆలోచించే విధంగా అలరించాయి. గత పదవ తరగతి పరీక్షల్లో ( 9.8 ), (9.2 ) మార్కులతో అద్భుతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులను స్కూల్ చైర్మన్ సంగని రాజు ప్రత్యేకంగా అభినందించారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కూడా స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆద్యాంతం ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఇంచార్జ్ బుచ్చిరెడ్డి ,డైరెక్టర్ మంచాల శ్రీనివాస్, స్కూల్ హెడ్మాస్టర్ హారిక, పాఠశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కూకట్‌పల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో నూతన బతుకమ్మ వేదిక ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, ఏప్రియల్ 7, నవభూమి ప్రతినిధి :** కూకట్‌పల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించబడిన నూతన బతుకమ్మ వేదిక (షెడ్డు) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పాల్గొన్నారు. రాజేశ్వర రావు స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆయనకు ఆశీర్వచనాలు అందించారు.అంతేకాక, బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ వేదిక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడనుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ వేడుకలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి మనవడు నవీన్ రావు, కురుమయ్య గారి కుటుంబ సభ్యులు కొండలరావు గారు, నర్సింగ్ రావు గారు, గొట్టుముక్కల వెంగళరావు గారు, రామాలయం చైర్మన్ తులసిరావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు తదితరులు హాజరయ్యారు

# కొత్తగడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

- వికరాబాద్ జిల్లా కలెక్టర్‌ను అదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి ,ఏప్రిల్ 7 :** ఎస్సీఎస్టీ బాలికలను కులం పేరుతో దూషించి దాడి చేసిన వికారాబాద్ జిల్లా కొత్త గడి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలతను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్, మానవ హక్కుల వేదిక,యంవి పౌండెషన్ సంస్థలు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేయగా స్పందించింన చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ పొన్ చెసి బాలికల పై దాడి సంఘటన వివరాలను తెలుసుకొని బాలికల పై దాడి చేసి,కులం పేరుతో అవమానించి న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.సస్పెండ్ చెసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రోహిత్ లు పాల్గొన్నారు.

# వినోబా నగర్ అంధుల ఆశ్రమంలో ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (నవభూమి ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వినోద్ నగర్ అందులో ఆశ్రమంలో ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కొని రాజు, విద్యార్థి సంఘం నాయకుడు మడుపు శివ సాయిల ఆధ్వర్యంలో కట్టమైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం వినోబానగర్ లోని అందులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్, కొండ్రు ప్రవీణ్, పాతూరి రాజేష్, టిల్లు, కొండ్రు మహేష్, చలమోని శివ కుమార్, కరుణాకర్, జలంధర్, దయచారి పాల్గొన్నారు.

# శ్రీరామనవమి, పట్టాభిషేకం వేడుకలు విజయవంతం

**భద్రాచలం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు

# ప్రజాసమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

- అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి





**మేడ్చల్ (నవభూమి బ్యూరో)** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 82 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాభవన్ నుండి ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను త్రిప్పి పంపే సందర్భంలో ఎందుకు త్రిప్పి పంపుతున్నారో వివరంగా సమాచారమిస్తూ దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాందేవ్ ఆసుపత్రిలో తల్లి పిల్లల వైద్య శిబిరానికి మంచి స్పందన

- 60 మంది చిన్న పిల్లలకు, 40 మంది పెద్దలకు ఉచితంగా హెచ్పివి వాక్సిన్
- మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, కుటుంబం, దేశం సుభిక్షంగా ఉంటుంది





**కూకట్ పల్లి, ఏప్రిల్ 07, (నవభూమి ప్రతినిధి) :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కూకట్ పల్లి లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆరోగ్యాకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అనే నినాదం తో తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరం లో నిర్వహించిన గైనెకలజీ కన్సుల్టేషన్, పెడియట్రిక్ కన్సల్టెషన్, మామోగ్రఫీ (రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్పివి వాక్సినేషన్ (1వ దోస్ మాత్రమే), జీఆర్బిఎస్, పాప్ స్మియర్ పరీక్షలను మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యం విక్రందేవ్ రావు, మీరా రావ్, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్, హాస్పిటల్ యండి. డాక్టర్ కె. కమలాకర్, డాక్టర్.ఛాయా దేవి, డాక్టర్ భవాని దివ్య లు పాల్గొని 60 మంది చిన్న పిల్లలకు, 40 మంది పెద్దలకు హెచ్పివి వాక్సిన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో పిల్లలు ఆరోగ్యం గా ఉండాలని ఉచిత హెచ్పీవి వాక్సినేషన్ ఇవ్వడం ద్వారా పిల్లలకు సర్వైకల్, ఇతర క్యాన్సర్ ని నివారించవచ్చు అని తెలిపారు. మహిళలు ఆరోగ్యం గా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా ఆ కుటుంబం, దేశం సుభిక్షం గా ఉంటుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు తల్లి పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని రాందేవ్ రావు హాస్పిటల్ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సదస్సు

**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశు రాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



యొక్క ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు, అని అనగా తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరించారు

# శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో డిసిహెచ్ఎస్ రవిబాబు ఆధ్వర్యంలో భక్తులకు వైద్యసేవలు







**భద్రాచలం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** అత్యంత వైభవంగా రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం శ్రీరాముని కళ్యాణం, సోమవారం శ్రీరాముని పట్టాభిషేకం జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాలు నిర్వహించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, రాష్ట్ర గవర్నర్ రెండు రోజుల కార్యక్రమం లో పాల్గొన్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లలో భాగంగా ప్రధాన భూమికగా ఉన్న వైద్య సేవలు. వైద్య సేవలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డి సి హెచ్ ఎస్ జి. రవిబాబు ఆధ్వర్యంలో వందలాది మంది వైద్య సిబ్బంది పాల్గొని భక్తులకు వైద్య సేవలు అందించారు. వైద్య సేవలలో భద్రాచలం ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ, ఇల్లందు ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్ వివిధ ప్రాంతాల నుండి వైద్యులు సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాది మంది భక్తులలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందించడంలో డి సి హెచ్ రవి బాబు విశేష కృషి చేశారు

# నేడు కోయగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన

**టేకులపల్లి ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి :** రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చడానికి గాను వారికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టింది. అందులో భాగంగా టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొంటారని స్థానిక తహసిల్దార్ నాగభవాని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం తర్వాత లచ్చగూడెం గ్రామంలో ఒక లబ్ధిదారుడి ఇంటిలో ఎమ్మెల్యే, కలెక్టర్ సన్న బియ్యం భోజనం చేయనున్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేస్తుంది

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ ఇంచార్జ్ ఉజ్మా షకీలా
- పార్టీ ఇచ్చిన పిలుపును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ లక్ష్యాలను నెరవేర్చాలి
- ప్రజా సమస్యల పరిష్కారంలో వారికి నిరంతరం అందుబాటులో ఉండాలి
- రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలి

**కూకట్‌పల్లి, ఏప్రియల్ 7, నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 100% అమలు చేస్తుందని వీటి ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ ఇంచార్జ్ ఉజ్మా షకీలా పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన జై బాపు, జై భీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యకర్తలను సమాయత్తం చేసే ఉద్దేశంతో సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉస్మా షకీలా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలన కొనసాగిస్తుందని అన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ లక్ష్యాలను నెరవేర్చాలని ఆమె కార్యకర్తలకు ఉద్బోధించారు. అనంతరం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ అందరికి అండగా ఉంటుందని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానన్నారు. కాంగ్రెస్ హయాంలోని జల ప్రాజెక్టులు పరిశ్రమలు వచ్చాయని అప్పుడే అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని లీడర్లుగా ఎదగాలని.. ప్రజా సమస్యల పరిష్కారంలో వారికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. అధికారులతో సానుకూలంగా ఉండి ప్రజా పనులు చేయించుకోవాలన్నారు. జై భీమ్ జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కెపిహెచ్బి కాలనీ మొదటి రోడ్లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమవుతుందని దీనికి కార్యక్రమం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు ఇన్చార్జి ఉస్మా పార్టీ ఉన్నత స్థాయి నాయకులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన కిట్ ను ఆయన ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బి బ్లాక్ అద్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, దండుగుల యాదగిరి, కర్క పెంటయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి, రాఘవేందర్, లక్ష్మయ్య, సంజీవరావు మరియు డివిజన్ అధ్యక్షులు మరియు బ్లాక్ అధ్యక్షరాలు, మరియు మహిళా అధ్యక్షురాలు, యూత్ నాయకులు, ఎన్ ఎస్ యు యూత్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.









# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అందించే సేవలు నిజంగా ప్రజలకు అవసరం

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 07, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అందించే సేవలు నిజంగా ప్రజలకు అవసరమైనవని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని భాగ్యనగర్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుబంధంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం సేవా కేంద్రాన్ని ఆయనతో పాటు భాగ్యనగర్ సేవాసమితి కన్వీనర్ వాసుదేవ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి సమిష్టిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉపశమనం కలిగించే సేవలను అందించడంలో ముందుంటారన్నారు. అధిక ఉష్ణోగ్రతల మధ్య త్రాగునీరు, శీతల పానీయాలు అందించడమే కాక, సేవా భావనను సమాజంలో నాటే కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా, భాగ్యనగర్ సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబోతున్నాము. ఆరోగ్యం, విద్య, నీరు, ఆహారం వంటి ప్రాధాన్యత గల అంశాల్లో సేవలు కొనసాగిస్తామన్నారు. పలువురు సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా తమ సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు